చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

ఎమ్మెల్యేలు కృష్ణారావు, వివేకానంద్



చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు బాబురావు, శ్రావణ్‌కుమార్ తదితరులు

చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ/దుండిగల్/జగద్గిరిగుట్ట/బాలానగర్, సెప్టెంబర్ 10: సమాజంలోని పీడిత వర్గాల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం బాలాజీనగర్ డివిజన్‌లోని మూసాపేట దోబీఘాట్ వద్ద చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు పగడాల బాబురావు, తూము శ్రవణ్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూమి.. భుక్తి.. వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పుకనిక, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మయని కొనియాడారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, నోముల సుందర్, శంకర్, యాదగిరి, స్వామి, శ్రీశైలం, రజక సంఘం నేతలు ఉన్నారు.

■ దుండిగల్ : పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని గాజులరామారం సర్కిల్, సూరారం డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్ సమీపంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణతో కలిసి ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నేతలు సిద్ధిక్, కస్తూరిబాల్‌రాజు, అడ్వకేట్ కమలాకర్, శ్రీమడేలా ప్రజారజక సేవా అధ్యక్షుడు చంద్రం, ప్రధాన కార్యదర్శి శంకర్, సభ్యులు పాల్గొన్నారు.

■ సీపీఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని సూరారం డివిజన్ రాజీవ్‌గాంధీ నగర్‌లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సీపీఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలు కాని లక్ష్మణ్, నాయకులు పాల్గొన్నారు.

■ జగద్గిరిగుట్ట : హక్కుల సాధనకు చాకలి ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని పలువురు కొనియాడారు. జగద్గిరిగుట్టలో ఔట్‌పోస్ట్ చౌరస్తాలో కార్పొరేటర్ జగన్, కాంగ్రెస్ సీనియర్ నేత కృష్ణగౌడ్, పాపిరెడ్డి, సత్యనారాయణ, నాగరాజు, సతీశ్, భూదేవిహిల్స్‌లో రజక సంఘం జరిపిన కార్యక్రమంలో జైహింద్, పాపుల్‌గౌడ్, మహేందర్, సంతోష్, విఠల్ , సీపీఐ నేతలు ఉమామహేశ్, రాములు, రాము, రవి, నగేశ్, యాదగిరి పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నేతలు సిద్ధిక్, కస్తూరిబాల్‌రాజు, అడ్వకేట్ కమలాకర్, శ్రీమడేలా ప్రజారజక సేవా అధ్యక్షుడు చంద్రం, ప్రధాన కార్యదర్శి శంకర్, సభ్యులు పాల్గొన్నారు.

■ బాలానగర్ : చాకలి ఐలమ్మ నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచిందని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఫతేనగర్ డివిజన్ పరిధి శోభనకాలనీ మార్కెట్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు భిక్షపతి, బాల కృష్ణ, అశోక్, ఎట్టయ్య, శంకర్, బాగయ్య, శ్రీనివాస్, నర్సింగ్‌రావు, శ్రీనివాస్, శేఖర్, సురేశ్, విశ్వనాథ్, శేఖర్ సలావుద్దీన్ పాల్గొన్నారు.

జగద్గిరిగుట్టలో ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్ తదితరులు

ఘనంగా ప్రా.సీఆర్‌రావు జయంతి

సీఆర్ రావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రముఖులు

కొండాపూర్, సెప్టెంబర్ 10: భారతదేశం, ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధ గణాంకవేత్తలు, గణిత శాస్త్రజ్ఞులలో ఒకరైన పద్మవిభూషణ్, ప్రొఫెసర్ కల్యంపూడి రాధాకృష్ణారావు (సీఆర్ రావు) 104వ జయంతిని గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సీఆర్ రావు అడ్వాన్స్‌డ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, అండ్ కంప్యూటర్ సైన్స్(ఏఐఎంఎస్‌సీఎస్)లోని రామానుజన్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా హాజరై వర్సిటీలో ఏర్పాటు చేసిన సీఆర్ రావు ప్రతిమను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రపంచంలోనే మేటి గణాంకవేత్త, గణిత శాస్త్రజ్ఞులలో ఒకరైన సీవీ రావు కృషిని గౌరవించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ బీజేరావు, ప్రొఫెసర్ బెర్లిన్ హోల్డెన్ ఐ రీసెర్చ్ సెంటర్ ఆఫ్ ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ ప్రొఫెసర్ డీ బాలసుబ్రమణ్యన్, మార్గదర్శి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శైలజ కిరణ్, ఐఎస్‌బీ మాజీ డీన్ ప్రొఫెసర్ ఎంఆర్ రావు, సీఆర్ రావు ఏఐఎంఎస్‌సీఎస్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటరామణ్, డాక్టర్ యూ.యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు

హెచ్‌ఎండీఏకు పార్కు స్థలాలు కేటాయించాలి

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 10 : కేపీహెచ్‌బీ కాలనీలో అభివృద్ధి చేయాల్సిన పార్కు స్థలాలను హెచ్‌ఎండీఏకు కేటాయించేలా కృషి చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావును కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు కోరారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు కార్పొరేటర్ వినతిపత్రాన్ని అందించారు. కేపీహెచ్‌బీ కాలనీ 9వ ఫేజ్‌లో 2.7 ఎకరాలు, కాలనీ 5వ ఫేజ్‌లోని 5 ఎకరాల పార్కు స్థలాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో పనులను కూడా ప్రారంభించడం జరిగిందని, చేపట్టిన పనులు ఎన్నికలు కాగానే ఆగిపోయాయన్నారు. పార్కుల అభివృద్ధి పనులు వేగంగా జరగాలంటే.. ఆ పార్కు స్థలాలను హెచ్‌ఎండీఏకు అప్పగించాలని కోరారు. కాలనీ 5, 9వ ఫేజ్‌లో అభివృద్ధి పనులు ఆగిపోయిన పార్కు స్థలాలను హెచ్‌ఎండీఏకు అప్పగిస్తే.. అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతాయన్నారు. కాలనీ ప్రజల కోసం పార్కు అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేలా కృషి చేయాలని కోరారు.

ద్విచక్ర వాహన యజమానికి ఆర్థిక సాయం

బాలానగర్, సెప్టెంబర్ 10 : ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ సమతానగర్‌లో చెట్టుకూలి ద్విచక్ర వాహనం ధ్వంసమైన సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ వాహన యజమానికి ఆర్థిక సాయం అందజేశారు. మంగళవారం వాహన యజమాని శ్రీనివాస్‌కు కాలనీవాసులతో కలిసి రూ.10వేలు ఆర్థిక సాయాన్ని ఆయన అందజేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు రామారావు, మధుసూదన్‌రెడ్డి, మరియాదాస్, శ్యాంసుందర్‌రావు, వెంకట్ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

మాదాపూర్, సెప్టెంబర్ 10: చెట్టుకు ఉరేసుకొని ఓ వ్యక్తి ఆతహత్య చేసుకున్న ఘటన మంగళవారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపిన ప్రకారం.. బోర్ బండలో నివాసం ఉంటున్న అంజయ్య(33) వృత్తిరీత్యా సెంట్రింగ్ పని చేస్తుంటాడు. ఈనెల 9వ తేదీన ఎంతసేపటికి అంజయ్య ఇంటికి రాకపోవడంతో తన భార్య సురేఖ అతనికి ఫోన్ కాల్ చేయగా.. రెస్పాండ్ కాలేదు. కొద్ది సేపటికి సత్యనారాయణ అనే వ్యక్తి అంజయ్య ఫోన్ రింగ్ కావడం చూసి ఫోన్ లిఫ్ట్ చేసి నవభారత్‌నగర్‌లోని డంపింగ్ యార్డ్ వద్ద ఉన్న చెట్టలో ఉరి వేసుకొని చనిపోయినట్లు తెలిపాడు. దీంతో మృతుడి భార్య సురేఖ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయగా విచారణలో ఆర్థిక ఇబ్బందులతో అంజయ్య ఉరివేసుకున్నట్లు చెప్పారు.

భవన కార్మికుడికి విద్యుత్ షాక్

తీవ్రగాయాలు.. ఆసుపత్రికి తరలింపు

దుండిగల్, సెప్టెంబర్ 10: నిర్మాణంలో ఉన్న ఓ బహుళ అంతస్తుల భవనం మూడో అంతస్తు నుంచి కిందపడిన కార్మికుడికి తీవ్రగాయాలైన ఘటన దుండిగల్ మున్సిపాలిటీ పరిధి గాగిళ్లాపూర్‌లో జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం.. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, గాగిళ్లాపూర్‌లో దయాకర్ అనే వ్యక్తి 180 గజాల్లో ఐదు అంతస్తుల భవనం నిర్మిస్తున్నాడు. మంగళవారం సాయంత్రం భవనం బయటి వైపు మూడో అంతస్తుకు సంబంధించి గోవా కర్రలు కడుతుండగా పక్కనే ఉన్న హైటెన్షన్ కరెంట్ తీగలు తగలడంతో విఠలయ్య(45) అనే కార్మికుడికి విద్యుత్ షాక్ తగిలింది. దీంతో అతడు ఒక్కసారిగా కిందపడటంతో తీవ్రగాయాలయ్యాయి. వెంటనే తోటి కార్మికులు క్షతగాత్రుడిని చికిత్స కోసం సూరారం మల్లారెడ్డి వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం విఠలయ్యకు ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. అయితే ఈ విషయంలో తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని సీఐ సతీశ్ తెలిపారు. కాగా, దయాకర్ నిర్మిస్తున్న బహుళ అంతస్తుల నిర్మాణానికి మున్సిపాలిటీ నుంచి ఎటువంటి అనుమతులు లేవని తెలుస్తున్నది.

కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 10 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో మంగళవారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 25, వంకాయ 50, బెండకాయ 50, పచ్చిమిర్చి 40, బజ్జి మిర్చి 65.

సామాజిక సేవలో ముందుండటం అభినందనీయం

జీడిమెట్ల డివిజన్ వెన్నెలగడ్డలో గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ సహకారంతో నిర్మించిన నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఫార్మా ఎండీ శ్రీనివాస్‌సాధు, మేనేజింగ్ ట్రస్టి కె.రఘురామన్ తదితరులు

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 10: సమాజ సేవలో ప్రైవేట్ సంస్థలు ముందుకు రావడం హర్షణీయమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అభినందించారు. గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ సంస్థ ఎండీ శ్రీనివాస్ సాధు, మేనేజింగ్ ట్రస్టి కె.రఘురామన్ సహకారంతో సీఎస్ఆర్ ఫండ్ కింద నూతనంగా నిర్మాణం జరిగిన జీడిమెట్ల డివిజన్ వెన్నెలగడ్డలో రూ.3 కోట్లతో మండల పరిషత్ పాఠశాల భవనాలు, సుభాష్‌నగర్ డివిజన్ సూరారం కాలనీలో రూ.6 కోట్ల జిల్లా పరిషత్ పాఠశాల భవనాలను సంస్థ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ సేవలో ప్రజలకు అవసరంగా ఉండే ఇలాంటి సేవలను చేయడం అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో ప్రతిఒక్కరు సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హరిశ్చంద్ర, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శిరీష, యాదగిరి, మాజీ కార్పొరేటర్ బి.సురేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నేతలు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్దిరాములు, సుధాకర్‌గౌడ్, జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, సమ్మయ్య నేత, ఎల్లాగౌడ్, నరేందర్‌రెడ్డి, నర్సింహ, యేసు, బాల మల్లేశ్ పాల్గొన్నారు.

– చింతల్ డివిజన్ శ్రీనివాస్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, జీడిమెట్ల ఎస్ఐ ఆంజనేయులు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

వరద కాల్వ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

మియాపూర్, సెప్టెంబర్ 10:ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషాముళ్లపూడి రోడ్‌లో ఎల్లమ్మ చెరువు అలుగుకు రూ.2 కోట్ల వ్యయంతో చేపడుతున్న వరద నీటి కాల్వ నిర్మాణ పనులను కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కార్పొరేటర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈ శ్రావణి, రవికుమార్, పార్టీ నేతలు సమ్మారెడ్డి, శివరాజ్, మోజెస్, షౌకత్ అలీ, విష్ణు, నర్సింహులు పాల్గొన్నారు.

డబ్బు లిస్తామని పిలిచి హత్య

మాదాపూర్, సెప్టెంబర్ 10: కక్షపూరితంగా వ్యక్తిపై దాడి చేసి కర్రతో ముఖంపై బలంగా కొట్టడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపిన ప్రకారం.. మాదాపూర్ లేబర్ అడ్డాపై కూలీ పని చేసుకునే మంద ఉపేంద్ర అనే వ్యక్తిని మాదాపూర్‌లోని హరిజన బస్తీలో నివాసం ఉంటున్న విజయ్ గత కొన్ని రోజులుగా డబ్బులు ఇవ్వమని తరుచూ వేధిస్తుండటంతో ఉపేంద్ర విజయ్‌ను ఎలాగైనా అంత మొందించాలని పథకం వేసి ఉపేంద్ర అతడి స్నేహితుడు లింగం కోటయ్య అలియాస్ కోటి ఇద్దరు కలిసి మాదాపూర్‌లోని హరిజన బస్తీలోని తాను నివాసం ఉండే చోటికి వెళ్లారు. అక్కడ విజయ్ లేకపోవడంతో అతడికి ఫోన్ చేసి డబ్బులిస్తామని హరిజన బస్తీలోని నిర్మాణుష్య ప్రాంతానికి రమ్మని చెప్పారు. అది నమ్మిన విజయ్ వారు చెప్పిన చోటుకు వెళ్లగా ఉపేంద్ర వెనకాల నుంచి విజయ్ తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. నిందితులు ఉపేంద్ర, లింగం కోటయ్యలను మంగళవారం పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. మృతుడి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

బావిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10: గుర్తుతెలియని వ్యక్తి బావిలో పడి మృతి చెందిన ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం... ఔటర్‌రింగ్ రోడ్డు సమీపంలోని వట్టినాగులపల్లి సర్వీస్ రోడ్డును ఆనుకొని ఉన్న మూవీటవర్స్ ఫ్లైఓవర్ పక్కన ఉన్న బావిలో మృతదేహం పడిఉందని స్థానికులు గచ్చిబౌలి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఆ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఒంటి ఎలాంటి గాయాలులేవని, అతని వయస్సు సుమారు 30 నుంచి 35 సంవత్సరాలు ఉండవచ్చని తెలిపారు. మూడురోజుల కిందట చనిపోయి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతికి గత కారణాలు, మృతుడి వివరాలు తెలియవని పోలీసులు పేర్కొన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించి గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి బంధువులు ఉంటే గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ సెల్:9490617237లో సంప్రదించాలని సూచించారు.

డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ఉద్యమిద్దాం

దుండిగల్, సెప్టెంబర్ 10: డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ఉద్యమిద్దామని జీడిమెట్ల సీఐ మల్లేశ్ పిలుపునిచ్చారు. మంగళవారం గాజులరామారంలోని తత్వ గ్లోబల్ స్కూల్ విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. విద్యార్థులు మత్తు పదార్థాల వైపు కన్నెత్తి కూడా చూడవద్దన్నారు. డ్రగ్స్ విక్రయించినా, సరఫరా చేసినా, వినియోగించినా చట్టరీత్య నేరమన్నారు. ఎక్కడైనా ఇటువంటివి కనిపించినా వాటికి సంబంధించిన విషయాలు పోలీసులకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు తమ భవిష్యత్తును మంచిగా నిర్మించుకోవాలని, ఎలాంటి చెడు అలవాట్లకు లోను కాకూడదని వివరించారు. అనంతరం ఆయన విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ విశ్వనాథ శివస్వామి, ప్రిన్సిపాల్ పావనితోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

సహాయక చర్యల్లో మాన్‌సూన్ బృందాలు

మాదాపూర్, సెప్టెంబర్ 10: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మాదాపూర్, హఫీజ్‌పేట్‌లోని ప్రధాన, అంతర్గత రహదారుల్లో వర్షపు నీరు నిలిచి వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో ఆదివారం జీహెచ్ఎంసీ మాన్‌సూన్ బృందాలు పలుచోట్ల రోడ్లపై నిలిచిన వర్షపు నీటిని తొలగించారు. మాదాపూర్ ఏఈ ప్రశాంత్, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి మాదాపూర్‌లోని ఇజ్జత్‌నగర్ కాలనీ, సీఓడీ, శిల్పారామం ఎదురుగా, 100 ఫీట్ రోడ్డు, హైటెక్ సిటీ రోడ్డు ప్రాంతాల్లో రోడ్లపై నిలిచిన నీటిని మాన్‌సూన్ బృందాలు నాలుగు విభాగాలుగా ఏర్పడి వర్షపు నీటిని పూర్తిగా తొలగించి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్త కుండా చర్యలు తీసుకున్నారు.

పేదలకు అండగా సీఎం సహాయనిధి :ఎమ్మెల్యే గాంధీ

నిధుల మంజూరు పత్రాన్ని ఇస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, సెప్టెంబర్ 10: సీఎం సహాయనిధి పథకం పేదలకు అండగా నిలుస్తున్నదని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఈ పథకం సాయంతో ఎందరో పేదలు తమ అనారోగ్యాలను దూరం చేసుకుని జీవనోపాధితో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డి కాలనీకి చెందిన యాదమ్మకు సీఎం సహాయనిధి కింద రూ.2.50లక్షల ఆర్థిక సాయం మంజూరు పత్రాన్ని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ మంగళవారం తన నివాసంలో అందించారు.

– పీఏసీ చైర్మన్‌గా నియామకమైన సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను అభినందించి సత్కరించారు.

– ప్రజా పద్దుల కమిటీ చైర్మన్‌గా నియామకమైన ఎమ్మెల్యే గాంధీని కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్, దొడ్ల వెంకటేశ్ గౌడ్, నార్నె శ్రీనివాస్‌రావు, బల్దియా స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ సహా పలు డివిజన్‌లకు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, యువజన, సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మండపంలో మట్టి గణపతి విగ్రహానికి పూజలు చేశారు. పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వానించారు. *– దుండిగల్, సెప్టెంబర్ 10*

బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు పనిచేయాలి

దుండిగల్,సెప్టెంబర్10:బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే.అరుణ అన్నారు. బీజేపీ సభ్యత్వనమోదులో భాగంగా మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లిలోని కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి డీకే అరుణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వివిధ వర్గాల ప్రజలకు సభ్యత్వ రసీదులు అందజేసి మాట్లాడారు. బీజేపీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ డా.ఎస్.మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు కొల్లి మాధవి, జయశ్రీ, డా.ప్రకాశ్‌రెడ్డి, శిల్పారెడ్డితోపాటు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధుడు అదృశ్యం

నర్సింహ(ఫైల్)

బాలానగర్, సెప్టెంబర్ 10: మానసిక స్థితి సరిగ్గాలేని వయోవృద్ధుడు అదృశ్యమైన ఘటన బాలానగర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. సీఐ కె.నవీన్‌కుమార్ తెలిపిన ప్రకారం... బాలానగర్ డివిజన్ పరిధి ఇందిరానగర్‌కు చెందిన నర్సింహ (89) రెండేండ్ల నుంచి మానసికస్థితి సరిగ్గాలేకపోవడం కారణంగా ఇంటి వద్దనే ఉంటున్నాడు. కాగా, ఆగస్టు 21వ తేదీ రాత్రి నిద్రకు ఉపక్రమించగా.. 22వ తేదీ ఉదయం 6 గంటలకు లేచి చూడగా నర్సింహ ఇంటి వద్ద కనిపించలేదు. దీంతో అతడి ఆచూకీ కోసం పరిసర ప్రాంతాలు, బంధువుల వద్ద గాలించినా ఫలితంలేక పోవడంతో ఆయన కుమారుడు కుర్మయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నర్సింహ బయటకు వెళ్లినప్పుడు తెల్లని షర్టు, దోతి ధరించి ఉన్నాడు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
IA No. 525 OF 2021
IN
IA No. 587 OF 2018
IN
OS.No. 147 OF 2018
&
IA.No. 527 OF 2021
IN
O.S.No. 147 OF 2018

Between:
Harijan @ Madiga @ Koninti Suman and another ...Petitioners/Plaintiffs
AND
Harijan @ Madiga @ Koninti Narsimlu and others ...Respondents/Defendants

To
Smt. D.Shanthamma, D/o. Late H.Venkaiah, Aged about 42 years, Occ: Housewife, R/o. H.No. 172/5/2/P/53, Gachibowli, Serilingampally, R.R. District, Hyderabad.
(...Proposed Respondent/Defendant No. 8)

NOTICE

To take notice that the petitioners/plaintiffs filed a petitions in OS.No. 147/2018 (suit for Partition and possession in respect of suit schedule properties against the defendants) to implead the proposed Respondent/Defendant No. 7 to 11 and the said petitions are posted to 17-09-2024 for your appearance (Proposed Respondent/Defendant No. 8) before the Hon'ble Principal Junior Civil Judge Court at Sangareddy 10.30 A.M. by person or through counsel failing which the matter will be decided against you.

// BY COURT ORDER //
T.SATHYANARAYANA,
B.ARJUN & M.MADHU MOHAN,
Advocates, Sangareddy.
Date: 10-09-2024, Place: Sangareddy.

ఘనంగా గణపతి పూజలు